సేవల్లో అలసత్వం వద్దు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : గ్రామ, వార్డు సచివాలయాల్లో సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు, ప్రజలకు సర్వీసులు అందజేయడం పై దృష్టి సారించాలని కాకినాడ జిల్లా పెద్దాపురం డివిజన్ డిఎల్‌డిఓ, కెఎన్‌వి ప్రసాదరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రత్తిపాడు 1,2,3 సచివాలయాలను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సచివాలయ స్థాయిలో ప్రజలకు కల్పించే సేవల పట్ల సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కల్పించారు. సుమారు 530 సర్వీసుల వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రభుత్వం అందజేస్తుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్వీసుల కల్పనలో అలసత్వం వహిస్తే సంబంధిత సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. సర్వీసుల కల్పన విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే స్థానిక మండల అధికారులకు, టోల్ ఫ్రీ నెంబర్, డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయానికి తెలియజేయాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ప్రజలకు 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే ఆయుష్మాన్ భారత్ పథకం ఈ కేవైసిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డిఎల్‌డిఓ వెంట ఎంపీడీఓ ఎస్ వెంకటాచలం, ఈవోఆర్డి కాశీ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా కుక్కల సంచారం

విశాలాంధ్ర - గోకవరం : మేజర్ గ్రామ పంచాయతీ గోకవరంలో గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తున్నాయి. గోకవరంలోని పాత బస్టాండ్, హనుమాన్ జంక్షన్, అరవ పేట, రానా జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్, ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న కేర్ హాస్పిటల్, సూర్య ఫంక్షన్ హాల్, పద్మప్రియ సినిమా హాల్ సెంటర్, శివాలయం సెంటర్లలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూండడంతో వివిధ పనుల మీద వెళ్లే ప్రజలు, విద్యార్థులు మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో అనేకసార్లు కుక్కలు దాడి చేసి కరవడంతో అనేకమంది చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా గోకవరం మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కుక్కల సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర - అమలాపురం : అల్లవరం మండలం గోడి గ్రామంలో మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని ఆధ్వర్యంలో నూతనంగా మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం గోడి శాఖ ఏర్పాటు చేసారు. అధ్యక్షురాలిగా ఉప్పే కృపమ్మ, ప్రధాన కార్యదర్శిగా కొల్లు దుర్గ, వైస్ ప్రెసిడెంట్‌గా గొల్లపల్లి అరుణ, ట్రెజరర్‌గా తాళ్ళ పద్మావతి, నాతి భవాని, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సాపే రజనీకుమారి ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు, వార్డు మెంబర్‌లు వర్ధనపు గోపాలకృష్ణ, చింతా సంపదరావు, గ్రామ పెద్దలు తాళ్ళ సాంబమూర్తి, రేవు శ్రీనివాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - అనపర్తి : ధాన్యం కొనుగోలు నిబంధనలు సరళీకృతం చేయాలని, తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శ్రేణులు నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అనపర్తి శివారు కొప్పవరం రోడ్డులో ధాన్యం రాశుల వద్దకు వెళ్లి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ నిబంధనలతో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నామని వలంటీర్లు వస్తారని చెబుతున్నారని ఇంతవరకు ఎవరు రాలేదని ధాన్యం కొనుగోలు చేయక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ రామకృష్ణారెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఊనగట్ల విద్యార్థులు

విశాలాంధ్ర-చాగల్లు: ఈ నెల ఆరవ తేదీన చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ హై స్కూలులో నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ కేటగిరిలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఊనగట్ల గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థినులు పుల్లూరి మౌనిక సాయి (కెప్టెన్) గుడాల నాగ భవాని ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ఎస్ రామానుజం సోమవారం తెలిపారు. ఈనెల 11వ తేదీన నెల్లూరు జిల్లా కావలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ విద్యార్థులను పాఠశాల పి.డి పి. లెనిన్ బాబు, పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు అభినందించారు.

9న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -చాగల్లు: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 9న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి. రాంప్రసాద్ తెలిపారు. ఎంపీపీ మట్టా వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత భారతరత్న సర్ సివి రామన్ జయంతి సందర్భంగా సోమవారం ఎర్నగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు టెక్నాలజీ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ సొసైటీ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక విశ్లేషకులు సుంకపల్లి సత్తిరాజు మాట్లాడుతూ భారతదేశంలో నోబుల్ బహుమతి పొందిన తొలి భారతీయుడు సర్ సివి రామన్ చరిత్ర సృష్టించారన్నారు. రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతికి సంబంధించి అనేక అనుమానాలు నివృత్తి చేశారని వివరించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఈనెల 10వన బహుమతులను అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డు కులాల వర్గీకరణ కోసం

డిసెంబరు 15న ఢిల్లీలో మహాధర్నా

విశాలాంధ్ర - అంబాజీపేట : కోనసీమలోని అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ టిక్కెట్లను మాదిగలకు కేటాయించాలని ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ మాదిగ డిమాండు చేశారు. ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల వర్గీకరణ కోసం డిసెంబరు 15న ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తామన్నారు. గంగలకుర్రు అగ్రహారంలో కాలేయ వ్యాధితో బాధపడుతున్న దరిసపాటి ప్రశాంత్ కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేశారు. కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఈతకోట రాజు, జిల్లా యువజన అధ్యక్షుడు కొడమంచలి సాయికుమార్, ప్రధానకార్యదర్శి మోకాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగించుకోండి

విశాలాంధ్ర - ఆలమూరు : ఈ నెల 12వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు సివిల్ కోర్ట్ న్యాయమూర్తి దేపా దైవ కృప అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గత నెల 31వ తేదీ నుండి ఈ నెల 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలందరూ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

విక్టరీ వెంకటరెడ్డి ఆలోచనలు ఆచరణీయం

విశాలాంధ్ర - రావులపాలెం : తాను పుట్టిన గ్రామాన్ని కన్నతల్లిలా భావించి గ్రామం బాగుండాలని, గ్రామంలో పచ్చదనం పెంపొందించాలని రావులపాలెం మాజీ సర్పంచ్, విక్టరీ సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరీ వెంకటరెడ్డి) ఆలోచనలు ఆచరణీయమని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంను పచ్చదనంగా తీర్చిదిద్దుదాం...ఆరోగ్యకరమైన జీవనానికి పునాది వేద్దాం...అనే భావనతో హరితవనం...అందరి లక్ష్యం పుస్తకాన్ని గొలుగూరు వెంకటరెడ్డి రూపొందించారు. ఆ పుస్తకాన్ని సోమవారం కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. రావులపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన బ్రోచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విక్టరీ వెంకటరెడ్డి వ్యాపారవేత్తగానే కాకుండా సేవాభావం, సంక్షేమ కార్యక్రమాలు అమలులో తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు కర్రి లక్ష్మి వెంకట నాగదేవి వీర్రెడ్డి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తూరల పూడ్చివేత

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామ పంచాయతీ పరిధిలో తాడు ఫ్యాక్టరీ వద్ద లే అవుట్ వాడకం నీరుని దశనమెట్ట ఛానెల్‌లోకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన తూరలను రైతులు పూడ్చివేయించారు. ఈ నీరు దశనమెట్ట ఛానెల్ ద్వారా నేలటూరు, వల్లూరు, వడ్ల మూరు, నిడసనమెట్ట తదితర గ్రామాల ఆయకట్టు పరిధిలో సుమారు 6 వేల ఎకరాలకు సాగునీరు పారుతుందని రైతులు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, జంతు కళేబరాలు, పరిశ్రమలు నుండి వెలుబడే వృదానీరు ఈ ఛానల్‌లో వదలడం వలన భూమి నిస్సారమై వరి దిగుబడి పది నుండి పదిహేను బస్తాలు తగ్గుతుందని దశనమెట్ట చానెల్ ఆయకట్టు రైతులు వాపోయారు. ఆ లే అవుట్‌లో నిలబడి వల్లూరు గ్రామానికి చెందిన వల్లూరి వీరబాబు, రైతులు మీడియాతో మాట్లాడుతుండగా ఆ లే అవుట్ యజమాని జిన్నూరి సాయిబాబా, అతని అనుచరులు వచ్చి, బాధిత రైతులతో వివాదానికి దిగారు. చాలా నివాసాలు నుండి మరుగు నీరు, ఫ్యాక్టరీ వ్యర్థాలు నిడశనమెట్ట ఛానెల్ లోకి వదులుతున్న ఇంకా ఎటువంటి నిర్మాణాలు చేపట్టని మా తూరలు పూడ్చడం కక్ష సాధింపు చర్యలు అని లే అవుట్ యజమాని జీన్నూరి సాయిబాబా వివాదానికి దిగారు.ఎటువంటి నోటీస్‌లు ఇవ్వకుండా, తమకు తెలియ కుండా మా తూరలు జేసిబీతో ఎలా పూడ్చారని జిన్నూరి సాయిబాబా అనుచరులు వాగ్వాదానికి దిగగా ఇరువర్గాలు తోపులాటలో పరువురి చొక్కాలు చిరిగాయి. దీంతో రైతులు వల్లూరి వీరబాబు ఆధ్వర్యంలో రైతులు మండపేట కపిలేశ్వరపురం రహదారి పై బైఠాయించారు. రైతుల పక్షాన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చుండ్రు చిట్టి బాబు, వల్లూరు గ్రామ సర్పంచ్, దాసి మీనా కుమారి సంఘీభావం తెలిపారు. మండపేట రూరల్ సిఐ పి. శివగణేష్, అంగర, మండపేట సబ్ ఇన్స్పెక్టర్‌లు బి సంపత్ కుమార్, ఎమ్ అశోక్‌లు సంఘటన స్థలానికి విచ్చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఇరువర్గాలను అక్కడ నుండి పంపించి వేశారు. నిడశనమెట్ట ఛానెల్‌లోకి వదులుతున్న అన్ని మురుగు నీరు మార్గాలు మూయించి వేస్తామని ఎమ్ఎల్‌సీ తోట త్రిమూర్తులు హామీతో వివాదం సద్దు మణిగింది.

ఏరియా ఆసుపత్రిలో నిలిచిన భోజన వసతి

- రోగుల ఇబ్బందులు

- అండగా నిలిచిన జనసైనికులు

విశాలాంధ్ర - రాజోలు: మండల కేంద్రం రాజోలు సీహెచ్సీలో రోగులకు నాలుగు రోజుల నుంచి భోజన వసతి నిలిపి వేశారు. గుత్తేదారులకు ఏడాదిన్నరగా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో వారు చేతులెత్తేశారు. దీంతో రోగులు, గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలకు 40 ప్రసవాలు, ఇతర శస్త్రచికిత్సలు, జ్వరపీడితులు కలిపి 50మంది పైనే ఆసుపత్రిలో ఉంటారు. భోజన సౌకర్యం నిలిచి పోవడంతో వారందరూ ఇబ్బందులు పడుతున్నారు.

స్పందించిన జనసైనికులు : ఆసుపత్రిలో ఆకలితో అలమటిస్తున్న రోగులను చూసి రాజోలు జనసేన నాయకులు కోళ్ల బాబి స్పందించారు. వెంటనే ఆయన రోగులకు భోజనం ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఆసుపత్రిలో పేషెంట్లకు భోజనం ఏర్పాటు చేయలేని ఈ ప్రభుత్వం ఎందుకు అని ప్రశ్నించారు. గొల్లమందల సూర్య భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించే వరకు ఎన్ని రోజులైనా సరే రోగులకు భోజనం ఏర్పాట్లు చేస్తానని హాస్పిటల్ సిబ్బందికి మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాట్నారాజు జిల్లా కార్యదర్శి గుండాబత్తుల తాతాజీ, నియోజకవర్గ నాయకులు పినిశెట్టి బుజ్జి, ఉల్లిశెట్టి అన్నపూర్ణ, సాదనాలవెంకన్న బాబు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయం



విశాలాంధ్ర - మండపేట : ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేశారని కొనియాడారు. సిఎం జగన్ పాదయాత్ర చేసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండపేట విజయలక్ష్మి నగర్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఈ వేడుకలు జరిగాయి. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తోట త్రిమూర్తులు కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా సుమారు 3600 కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రత్యక్షంగా ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొమ్ము రాంబాబు, జిన్నూరి సాయిబాబు, పార్టీ కార్యదర్శి దూలం వెంకన్నబాబు, టౌన్ వైసీపీ అధ్యక్షుడు ముమ్మిడివరపు బాపిరాజు, రూరల్ అధ్యక్షుడు పిల్లా వీరబాబు, కో అప్షన్ సభ్యులు సయ్యద్ రబ్బానీ, రెడ్డి రాధాకృష్ణ, వైఎస్సార్సీపీ నాయకులు యాళ్ల శ్రీనివాస్, సిరిపురపు శ్రీనివాస్, పెంకే గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- చాగల్లు : డిఎల్‌పిఓ వి. శాంతమణి తమ సిబ్బందితో సోమవారం సచివాలయం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బంది సమయానికి రాకపోవడంతో పాటు పలు విషయాలను అధికారులు గుర్తించారు. దీంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బొలిశెట్టి రాంప్రసాద్ అధ్యక్షతన సత్యవతి సిబ్బందికి సమావేశం నిర్వహించారు. సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయ పని వేళలు అడగగా అతి కొద్దిమంది సమయాన్ని చెప్పడంపై ఆమె మండిపడ్డారు. స్పందన అర్జీలు స్వీకరించేందుకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు తప్పక సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - ప్రతిపాడు : ప్రత్తిపాడు మండలం ధర్మవరం భవిత కేంద్రంలోని రికార్డులను కాకినాడ జిల్లా సమగ్ర శిక్షణ కో ఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు పరిశీలించి సూచనలు అందించారు. అనంతరం ధర్మవరంహైస్కూల్‌ను సందర్శించి నాడు-నేడు పనులను పరిశీలించారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం సందర్శించి మెయిల్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బందికి పలు చుచనలు చేశారు. అనంతర డిఎన్‌టి స్కూల్‌ను సందర్శించి మధ్యాహ భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు వికాలంగత్వం కలిగిన బాలికల వివరాలను జిల్లా కేంద్రానికి పంపాలని కోరారు. వీళ్లకు స్కాలర్ షిప్ నిమిత్తం వారి వివరాలు అందజేయాలన్నారు. వీరి వెంట సిఆర్పిలు రాంజీ ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం

విశాలాంధ్ర - కరప : అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయ మని మాజీ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. సోమవారం కరప చిరంజీవి కళ్యాణ మండపంలో సరేలే రాజేష్ అధ్యక్షతన పాటకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు అందరూ విచ్చేసి అంబేద్కర్ ఆశయాల నేటి యువతకు ఆదర్శప్రాయం అని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వాగ్గేయకారుడు షాన్ రేంజర్ల రాజేష్ తన పాట ద్వారా తన మాట ద్వారా నేడు దళితులపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు సమాజంలో వారి పాత్ర పైన తన మాట పాటల ద్వారా తెలియ జేశారు. ప్రముఖ అంబేద్కర్ వాది లెక్చరర్ దుగ్గుదురు గ్రామానికి చెందిన పి.నరసింహమూర్తి మాస్టారు అంబేద్కర్ పై ఎన్నో పాటలు రచించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాటకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని రచయిత సవిలే రాజేష్ ఏర్పాటు చేసి నరసింహమూర్తి మాస్టారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఆచార్యా శిఖామణి డాక్టర్ బాబ్జి, ఎంపీపీ శ్రీలక్ష్మి, స్వర్ణాంధ్ర సేవా ట్రస్ట్ అధ్యక్షులు గుబ్బల రాంబాబు జన మిత్ర ఎడిటర్ పొనుగుమట్ల విష్ణుమూర్తి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఈడి గుడాల కృష్ణ, మాజీ జిల్లా వైద్యాధికారి మోకా పవన్ కుమార్, ప్రిన్సిపాల్ పాకాచంద్రరావు, పందు అశోక్ కుమార్, మారెళ్ళ రాఘవులు, ఎస్ వెంకటరావు, బౌద్ధ ఉపాసక గిడ్ల వీరప్రసాద్, రామ్ స్వరూప్ సర్పంచులు, ఎంపిటీసీలు, ఎస్సీసంఘ నాయకులు పాల్గొన్నారు.

మరోసారి ఉదారతను చాటుకున్న మంత్రి దాడిశెట్టి

విశాలాంధ్ర - తుని : భర్తనూ, ఎదిగిన కుమారుడ్ని కోల్పోయిన ఓ యువతికి రోడ్లు భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా సొంత నిధులు అందించి మరోమారు తన ఉదారతను చాటుకున్నారు. నియోజకవర్గంలో కోటనందూరు గ్రామంలో ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దాడిశెట్టిని అదే గ్రామానికి చెందిన బత్తిన సత్యవతి అనే మహిళ అనారోగ్యంతో తన భర్త చనిపోయాడని, ఇటీవల సంవత్సరం క్రితం ఎదిగిన కుమారుడు కూడా అనారోగ్య కారణాల వల్ల చనిపోయాడని బ్రతకడం కష్టంగా ఉందని తన గోడును వెళ్లబుచ్చుకుంది. ఆమె దీనస్థితికి చలించిపోయిన మంత్రి రాజా తక్షణమే 50,000 వేల ఆర్థిక సహాయాన్ని తన బంధువు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పోతల లక్ష్మణ్ చేతులమీదుగా సోమవారం మంత్రి కార్యాలయంలో అందించారు.

నగర సంకీర్తనలతో మారుమ్రోగుతున్న గ్రామాలు

విశాలాంధ్ర - గండేపల్లి : శ్రీరామ.. నామస్మరణలతో రామాలయాలు.. శివనామ..స్మరణలతో శివాలయాలు మారు మ్రోగాయి. కార్తీకమాసం సోమవారం పర్వదినం పురస్కరించుకుని గండేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో రామాలయాల వద్ద నగర సంకీర్తనలతోను, శివాలయాల వద్ద వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తుల శివనామ స్మరణలతోను మారు మ్రోగాయి. మల్లేపల్లిలో పాతూరులో కొప్పుల రాంబాబు గురువు ఆధ్వర్యంలో, కొత్తూరు, నీలకుందీలపేట, అన్నపురాజుపేట రామాలయాల వద్ద భక్తులు తెల్లవారుజాము నుండి జ్యోతులు పట్టుకుని రామనామ స్మరణలతో వీధులవెంట నగర సంకీర్తనలు చేశారు. దీంతో ఆయా గ్రామాలు పండుగ వాతావరణం నెలకొంది.

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సీవీ రామన్

విశాలాంధ్ర - గోపాలపురం : భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సివి రామన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశానికి ఉపయోగపడాలని హెచ్ఎం జయరామారావు తెలిపారు. సోమ వారం సివి రామన్ జయంతి వేడుకను మండలంలోని చిట్యాల పాఠశాల యందు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జయ రామారావు మాట్లాడుతూ 18 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తిచేసిన అనంతరం కాంతి యొక్క విక్షేపణపై, ధ్రువాల ఉపరితల ఉద్రిక్తత పై పలు పరిశోధనలు చేసిన గొప్ప మేధావి అని అన్నారు సివి రామన్ ఎఫెక్ట్ ఆయనకు అంతర్జాతీయ ఖ్యాతిని గడిచిపెట్టిందని కొనియాడారు. సంగీతములు ధ్వని కృప ప్రకంపనలు సముద్రము యొక్క రంగు వంటి పరిశోధనలే కాకుండా కాంతిని గురించి రామన్ ఎఫెక్ట్ వంటి పరిశోధనల ద్వారా ఆయన నోబెల్ బహుమతి అవార్డు గ్రహీతగా ఖ్యాతి గడించారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ రాజశేఖర్ సి ఆర్ పి నాగరాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

స్పందనలో190 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - తాళ్ళరేవు/ కాకినాడ : జిల్లా కేంద్రానికి రాలేకపోతున్న అర్జీదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రతి నెల మొదటి సోమవారం ఒక నియోజకవర్గ కేంద్రంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. నవంబరు నెల మొదటి సోమవారం జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం తాళ్ళరేవు ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎస్.వి.వి.సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో బీవి రమణ తదితరులు తాళ్ళరేవు మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 190 అర్జీలు స్వీకరించినట్లు కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని పలు గ్రామ సచివాలయాలలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బి సావరంలో 1, తాటిపాక సచివాలయం-2లో ఒకటి, సోంపల్లిలో ఒకటి చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 8 నుండి 10 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాలువలను పూడ్చివేస్తే క్రిమినల్ కేసులు

విశాలాంధ్ర - గోపాలపురం : వ్యవసాయ సాగుకోసం కాలువలను పూడ్చి వేసే రైతులపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు చేపడతామని తాడిపూడి ఎత్తిపోతల పథకం ఏఈ షమ్మీ హెచ్చరించారు. సోమవారం గోపాలపురం- వాదాలకుంట మధ్యలో నిర్మించిన తాడిపూడి ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ- 2 పరిధిలో ఎం-2 మైనర్ (సబ్ కెనాల్) పూడ్చివేతకు గురైన ప్రాంతాన్ని ఏఈ షమ్మీ పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతుల అభివృద్ధి కొరకు, వ్యవసాయ సాగు నిమిత్తంఅప్పటి ప్రభుత్వం తాడిపూడి కాలువపై అనుబంధ కాలువలను నిర్మించారని తెలిపారు. ఇటీవల కాలువను పూడ్చివేసిన రైతులపై, కాలువ ఇరువైపులా గల భూమిని ఆక్రమించుకున్న రైతులపై కేసులు నమోదు చేయనున్నట్టు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

కళ్లపట్ల జాగ్రత్తలు వహించండి

విశాలాంధ్ర - ఆలమూరు : సర్వేంద్రియానం నయనం ప్రధానం" మానవ దేహంలో ఉన్న అన్ని అవయవాల కంటే కళ్ళు ప్రధానమైనవని వాటి పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తమ్మన శ్రీనివాసు అన్నారు. లంక గ్రామాలమైన చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న "కంటి వెలుగు" (స్కూల్ చిల్డ్రన్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నేత్ర వైద్యులు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్న వివిధ రకాలైన దృష్టి లోపాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడిద నాగేశ్వరరావు, నాయకులు దొండపాటి చంటి, మోటూరి సురేష్, పంచాయతీ కార్యదర్శి యు రేణుక, పలువురు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - పి గన్నవరం : ముఖ్యమంత్రి జగన్ తోనే రాష్ట్ర అభి వృద్ధి సాధ్యమని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఈ మేరకు ఆయన పి గన్నవరం మండలం లోని ఊడిమూడి గ్రామంలో నూతనంగా చేపట్టనున్న ఇంటింటికి కుళాయి పైప్ లైన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి మండలంలోని వైకొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆయా కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

కుండలేశ్వరంలో శైవ పూజలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కార్తీక మాసం రెండవ సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుపొందిన కుండలేశ్వరం శివాలయం నందు తెల్లవారుజామునుండే పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామివారికి అభిషేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. పండితులు కాళ్ళ కూరి కామేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని చెయ్యేరు, కందికుప్ప,పల్లంకురు, నడవపల్లి శివాలయాల్లోనూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

SOUTH INDIAN Bank

గ్రౌండ్ ఫ్లోర్, డి.నం. 20-10-11, వార్డ్ నం.21, ఆచంటవారి వీధి, సుబ్బారాయుడు గుడి వీధి, తణుకు, ఆంధ్రప్రదేశ్ - 534 211
ఇ-మెయిల్ ఐడి: br0992@sib.co.in

బ్యాంకు వద్ద తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం

బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున ఖాతాల్లో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రికోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. తెలియపర్చడమైనది.
క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ల కొరకు తేదీ :14-11-2022 మ॥12:00 గం.నుండి మ॥03:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

వ. సం.	బంగారు రుణ ఖాతా సం.	పేరు	తనాఖా పెట్టిన తేదీ	తనఖా బంగారం బరువు (మొత్తం బరువు గ్రాముల్లో)	బంగారు రుణం మొత్తం
1	099265300001748	కురసాల మోహన్ విశ్వంత్	11/3/2022	95	3,37,000/-
2	099265300001130	మాగాపు ఫణికుమార్	24/3/2022	18.9	66,000/-
3	099265300001131	మాగాపు ఫణికుమార్	24/3/2022	23	76,000/-
4	099265300001132	మాగాపు ఫణికుమార్	24/3/2022	5	17,000/-
5	099265300001802	అల్లు రాజేశ్వరి	30/3/2022	34.3	1,21,000/-
6	099265300001804	అల్లు రాజేశ్వరి	30/3/2022	22.8	81,000/-
7	099265300001805	అల్లు రాజేశ్వరి	30/3/2022	8.5	28,000/-

మరింత సమాచారం కొరకు దయచేసి ఆక్షన్‌టైగర్‌ను 6359575981/9023724780 పై సంప్రదించగలరు.
సం/- మేనేజర్
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

విపత్తు నష్టాల నివారణకు వలంటీర్లు

విశాలాంధ్ర-ఏలూరు : జిల్లాల్లో విపత్తుల వలన కలిగేనష్టాలను నివారించేందుకు క్షేత్రస్థాయిలో ఆపదమిత్ర వాలంటీర్లను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ (ఎపిఎస్ఐఆర్డిపిఆర్) డైరెక్టర్ జె. మురళి అన్నారు. సోమవారం ఏలూరు జె.వి.ఆర్. నగర్ లోని సోషల్ సర్వీస్ సెంటర్ లో జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఎపిఎస్ఐఆర్డిపిఆర్ డైరెక్టర్ జె. మురళి, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపదమిత్ర కరదీపికను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిఎస్ఐఆర్డిపిఆర్ జె. మురళి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో కమ్యూనిటీ ఆధారిత సన్నద్ధత, ప్రణాళిక ప్రమాదం, ప్రభావాలను తగ్గించడానికి, సహాయం అందించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఏ విపత్తు సంభవించినా ప్రాణనష్టం జరగకుండా చూసేందుకు కమ్యూనిటీ భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 5 మండలాలకు చెందిన 100 మందికి 12 రోజులు పాటు సమగ్ర శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా తొలి 10 రోజులు శిక్షణ అందించడంతోపాటు మిగిలిన 2 రోజులు తుఫాను, వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో మాక్ డ్రిల్ నిర్వహించి అవసరమైన శిక్షణ అందించనున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థలు విపత్తుల ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల ప్రజలకు తగిన ప్రాథమిక అవగాహన కల్పించేందుకు ఆపదమిత్ర శిక్షణ తరగతులు ఎంతో దోహదం చేస్తాయన్నారు. 'ఆపదమిత్ర' కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ డిటిఎం జి. ప్రసంగిరాజు, డిపిఎం రత్నబాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని, దళితులకు రక్షణ కల్పించాలని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల 30వ తేదీన కొమడవోలు గ్రామంలో వలంటీర్ రాకేష్‌పై అగ్రవర్ణాల పెత్తందారులు, దురహంకారులు దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన దోషులపై హత్య కేసు నమోదు చేయాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న బాలాజీ మాట్లాడుతూ రాకేష్ పై హత్య చేయడానికి ప్రయత్నించిన అగ్రవర్ణ భూస్వాములపై పోలీసులు కేవలం ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రాకేష్ పై దాడి చేసిన దోషులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఏలూరు మండల అధ్యక్షులు నేతల రవి, మాజీ ఎంపీపీ ఎం మాణిక్యాలరావు, అలాగా రవికుమార్, కందుల రమేష్, వివిధ డివిజన్లలో వచ్చిన దళిత, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరుశాతం నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే చెల్లుతుందని ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని సింగరాయపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం 98వ రోజు నిర్వహించారు . స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి డీఎన్నార్ , నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గడపగడపకు వెళ్లారు .దేశ చరిత్రలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు మరి కొన్ని పథకాలు ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ కు మరో అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

కారు, రెండు ద్విచక్ర వాహనాల సీజ్

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎన్ ఈ బి సి ఐ ఎన్ మణికంఠ రెడ్డి తెలిపారు ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి చెక్పోస్ట్ వద్ద ఆదివారం రాత్రి వేరు వేరు కేసులలో మూడు వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా ఒక కారు రెండు ద్విచక్ర వాహనాలలో ఆపి తనిఖీ చేస్తుండగా వాటిలో మద్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ మూడు కేసులలో 16 మద్యం సీసాలను, వాహనాలను సీజ్ చేసి జంగారెడ్డిగూడెం ఎస్ఈబి స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు ఈ తనిఖీలలో ఎస్ఈబి ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

9న బ్రౌనింగ్‌లో జిల్లా స్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్

విశాలాంధ్ర -భీమవరం: 9వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు తమ కళాశాలలో అండర్-19 స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక జరుగనున్నాయని బ్రౌనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రంపా ఎలిషా తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్చరీ, షూటింగ్, జిమ్నాస్టిక్స్, రోప్ స్కిప్పింగ్, ఫెన్సింగ్, నెట్ బాల్, మాల్కంబ్ క్రీడల్లో బాలి బాలికలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్లకు ఎంపికలు జరగుతాయన్నారు. సెలక్షన్ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శులు జయరాజ్, కుమార్ పర్యవేక్షణలో జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనాల్సినవారు 1-1-2004 వ తేదీ తర్వాత పుట్టిన వారై ఉండాలని, ఇంటర్మీడియట్ లోపు చదువుతున్న వారై ఉండాలని ఆసక్తి గల క్రీడాకారులు బోనఫైడ్, ఆధార్, పదవ తరగతి మార్క్స్ లిస్ట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9885886722 నెంబరులో సంపాదించాలని ఆయన తెలిపారు.

వ్యాపార అభివృద్ధికి నమ్మకమే పెట్టుబడి

విశాలాంధ్ర -కైకలూరు : మారుతీ హైడ్రాలిక్ ఫోమ్ వాష్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు పట్టణంలోని బస్ స్టాండ్ పక్కన మెకానిక్ జానపాల శివ నూతన మారుతి హైడ్రాలిక్ ఫోమ్ వాష్ సర్వీసింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధికి నమ్మకమే పెట్టుబడి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయులు,దూలం ఆది వినయ్ కుమార్,దూలం శ్యామ్ ఫణి కుమార్,సర్పంచ్ డి.ఎం.నవరత్నకుమారి, టౌన్ సిఐ ఎంవిఎస్ నాగరాజు, షేక్ రఫీ,నిమ్మల సాయిబాబు,అబ్దుల్ హమీద్,దండే రవిప్రకాష్,బోడిచర్ల సురేష్,గుర్రం శ్యామ్, పంజా నాగు, సమయం అంజిబాబు, షేక్ ముషా,తులసి పూర్ణ,జక్క రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాసం సందర్బంగా కిక్కిరిసిన శివాలయాలు

విశాలాంధ్ర - భీమడోలు : కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా భీమడోలు మండలవ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి .భీమడోలు శ్రీభీమేశ్వరస్వామి ఆలయం, పొలసానిపల్లి శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం, గుండుగొలను శ్రీభ్రమరాంబ మల్లే శ్వరస్వామి ఆలయం, అంబరుపేట శ్రీఉమారామలింగేశ్వరస్వామి, పూళ్ల శివాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండి క్యూలైన్లలో బారులు తీరారు. విశేష పూజలు అభిషేకాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. భీమడోలు శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు కాళ్లకూరి ఉమా విజయశంకరశర్మ ఆధ్వర్యంలో భీమేశ్వర స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు.. ఆలయం ఆవరణలో భక్తులు దీపాలు వెలిగించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయకమిటీ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసారు.

స్టేట్ బ్యాంక్ అందించే సేవలను శ్రీ రామ చంద్ర గ్రూపు సంస్థల ద్వారా పొందవచ్చు

విశాలాంధ్ర-టి.నరసాపురం : జంగారెడ్డిగూడెం స్టేట్ బ్యాంక్ అందించే సేవలను శ్రీ రామ చంద్ర గ్రూపు సంస్థల ద్వారా పొందవచ్చునని ఆ సంస్థల చైర్మన్ బి వి కృష్ణా రావు తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో జంగారెడ్డిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ రామ చంద్ర గ్రూపు సంస్థలు సంయుక్తంగా ఖాతాదారుల అవగాహనా సదస్సు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణా రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు,వ్యాపారులు,ఉద్యోగులు బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు,సర్పంచ్ కలపర్తి వెంకటేశ్వరమ్మ, కొత్త ప్రకాష్ బాబు, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ నారాయణ రావు,ఫీల్డ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్య, వివిఎస్ జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 11 ఫిర్యాదులు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు 11 ఫిర్యాదులు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ యు. రవిప్రకాష్ సూచించారు సోమవారం ఆయన పోలీస్ క్యాంప్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశారు .మీ స్పందనకు సివిల్, అత్తింటి వేధింపులు ,సరిహద్దు తగాదాలు, తదితర ఫిర్యాదులు అందాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

సాంకేతిక రంగంతోనే అభివృద్ధి

విశాలాంధ్ర- తణుకు: స్థానిక మాంటిస్సోరి స్కూలులో సోమవారం నోబెల్ బహుమతి గ్రహీత సర్. సి. వి రామన్ జన్మదిన దినోత్సవం సందర్భంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వందల ప్రదర్శనలను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నీతి అయోగ్ ఇన్నోవేషన్ మిషన్ సంకురాత్రి గంగాదర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల గురుంచి, అందు సర్. సి. వి. రామన్ కృషి గురించి మాట్లాడారు. కోర్ సైన్స్ పట్ల ఆసక్తి పెంచడం కొరకు ప్రదర్శనలు నిర్వహించామని, సమాజంలో సామాజిక సమస్యల పట్ల అవగాహన పెంచి వాటి పరిష్కార మార్గాలను కనుగొనే దశలో, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి శాస్త్ర సాంకేతిక రంగాల మీద ఆధారపడి ఉందన్న విషయంలో తర్ఫీదు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శివనామంతో మారుమోగిన శోభనగిరి

విశాలాంధ్ర- ఆగిరిపల్లి: శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీనరసింహ స్వామి గిరి పైన స్వయంభు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వెలసి ఉన్న కార్తీక సోమవారం పర్వదినమున భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం సోమవారము పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వరిని సన్నిధానంలో ప్రత్యేకమైన అభిషేకాలు, స్వామివారికి పుష్పములతో, బిల్లా పత్రము పారజాతము పూలతో స్వామివారిని అలంకరించి దీపారాధన కార్యక్రమం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు మూర్తి తెలిపారు. భక్తులకు వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి కొండపైన స్వయంభు వెలిసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా అభిషేకాలు దీపారాధన పూజలు చేయటం వలన పరమశివుని కటాక్షం పొందుతారని భక్తులకు నమ్మకం, శోభనగిరి కొండపైన 780 మెట్లు మెట్లు పూజ చేసుకుంటూ గోవింద నామముతో , శివపార్వతి నామముతో కొండపైకి వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. దుర్గా మల్లేశ్వర స్వామి ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పలు శివదీక్షపరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా వేణు

విశాలాంధ్ర-ముసునూరు:ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల మన్నన లను పొందితే ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచిపోతాడని భారతి విద్యా నికేతన్ ప్రిన్స్‌పాల్ కొండేటి శౌరి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన ముసునూరు భారతి విద్యానికేతన్ పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయునిగా పని చేస్తున్న నక్కనబోయిన వేణు లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్నారు.

పాత సామాగ్రి బహిరంగ వేలం

విశాలాంధ్ర-టి.నరసాపురం : అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాలకు చెందిన పాత సామాగ్రిని నిర్ణయించబడిన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన బహిరంగ వేలము వేయనున్నట్లు ప్రిన్సిపాల్ టి. నరసింహస్వామి తెలిపారు. స్థానిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పాతఇనుము, ఇత్తడి, అల్యూమినియం, స్టీల్, విద్యుత్,ఎలక్ట్రానిక్ పరికరాలు వేలము వేయనున్నామని ఆశక్తి గల కొనుగోలు దారులు ప్రిన్సిపాల్ అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల పేరున ఉన్న జంగారెడ్డిగూడెం స్టేట్ బ్యాంకులో చెల్లుబాటు అగునట్లు 5000 రూపాయలు డీడీ రూపంలో ధరావత్తు జమచేయవలెనని తెలిపారు. డి డి లను వేలం నోటీపై చేసిన ఈ నెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆఫీసు పని వేళల్లో అందజేయాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 9866559625 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-చాట్రాయి: బలహీన వర్గాల నివాస ప్రాంతంలో మెరుగైన తాగునీరు అందించడం కోసం పైప్ లైన్ పనులు ప్రారంభించినట్లు వైసీపీ మండల సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ బాబు తెలిపారు. మండల కేంద్రమైన చాట్రాయి పంచాయతీ గొల్లగూడెంలో తాగునీటి సౌకర్యం మెరుగు పరచడంకోసం రూ.10 లక్షల అంచనాలతో మంజూరైన పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నిత్యం ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, వైసీపీ నాయకులు సంకు సత్యనారాయణ, నెల్లూరు సత్యనారాయణ, వార్డు సభ్యులు నరసింహ రావు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలంలో అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర - పాలకొల్లు : మండలంలోని పాలమూరు గ్రామంలో హైకోర్టు ఇచ్చిన స్టేనే ధిక్కరించి, పంచాయతీ స్థలంలో వైసీపీ నాయకుల అండతో అక్రమ కట్టడం పనులు నిర్వహిస్తున్నారని పాలమూరు గ్రామ సర్పంచ్ పి వి ఎస్.వి.ఎస్ స్వామి నాయుడు విమర్శించారు.పాలకొల్లు రూరల్ మండలం పాలమూరు గ్రామంలో పంచాయతీకి సంబంధించిన స్థలంలో పంచాయతీ తీర్మానం లేకుండా అధికార వైసిపి నాయకులు అండదండలతో అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన విషయంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీ అనుమతి లేకపోవడంతో సర్పంచ్ పి వి ఎస్వీఎస్ స్వామి నాయుడు స్పందన కార్యక్రమంలోనూ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

ఎమ్మెల్యే పొన్నాడ ఎస్సీలకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం మండలం అన్నంపల్లి గ్రామంలో ఎస్సీలను కించపరిచేలా శిలాఫలకం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ వెంటనే ఎస్సిలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మున్సిపల్ మాజీ చైర్మన్ చెల్లి అశోక్ డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మిమ్మితి చిరంజీవి అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మున్సిపల్ మాజీ చైర్మన్ చెల్లి అశోక్ మాట్లాడుతూ ఇటీవల అన్నంపల్లి గ్రామంలో జల మిషన్ ద్వారా నీటి పథకానికి జరుగుతున్న శంకుస్థాపన శిలా ఫలకంలో మాలపల్లి అని శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడం దానిని పొన్నాడ సతీష్ కుమార్ ప్రారంభించడం ఎస్సీలను అవమానపరచడమేనని అన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఎస్సీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

నాణ్యమైన పాలు అందించడమే జగనన్న పాల వెల్లువ ఉద్దేశం

విశాలాంధ్ర - గోపాలపురం : నాణ్యమైన ఆరోగ్యదాయకమైన పాలను అందించటమే జగనన్న పాల వెల్లువ ముఖ్య ఉద్దేశ్యం అని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సత్య గోవింద్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో ఆర్.శ్రీదేవితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీలోగా ఫేస్ టూ లో భాగంగా తాళ్లపూడి గోపాలపురం మండలాలలో అమూల్ కంపెనీ ద్వారా పాలు సేకరించినందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకుగాను మంగళ బుధ గురు వారాలలో మండలంలోని 18 గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి, మండల పరిధిలో 15 అమూల్ పాల కంపెనీ ద్వారా ఆయా గ్రామాల్లోని పాల సేకరణ కేంద్రాల ద్వారా పాలు సేకరించి దానిని బల్కమిల్ కు సెంటర్లకు తరలించినట్లు తెలిపారు. ఈయన వెంట గోపాలపురం పశు వైద్యాధికారి దరిన్ బాబు ఉన్నారు.

ఎంపీపీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - దేవరపల్లి : మండల పరిషత్ అధ్యక్షులు కె వి కే దుర్గారావు జన్మదిన వేడుకలు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాల యానికి ఎంపీపీ దుర్గారావు రాగానే సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి అధికారులు ప్రజా ప్రతినిధులు దుర్గారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, ఏఎంసీ చైర్మన్ జై జనార్దన్ రావు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ రామకృష్ణ, దేవరపల్లి సర్పంచ్, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పీటీసీ స్వర్ణలత, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్ రాజేంద్ర బాబు, వైస్ ఎంపీపీ ఎస్.సుబ్బారావు, వైసీపీ నేతలు పచ్చ రాంగోపాల్, డి. గంగాధర్, గడ రాంబాబు, దుద్దుకూరు సొసైటీ అధ్యక్షులు కె.రామకృష్ణ, గౌరీపట్నం సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ అచ్యుతరావు, మాజీ ఎంపీటీసీ కడిమి రాజు, ఎంపీటీసీలు ,సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, శుభాకాంక్షలు తెలిపారు.

ఆదిత్యలో ఘనంగా ముగిసిన శ్రీశత చండీ మహాయాగం పూజలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలు ఆధ్యాత్మిక ప్రాంగణం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం నందు పంచాహ్నిక దీక్ష చతుర్వేద పారాయణం పురస్సర శ్రీ శత చండీ మహాయాగం గురువారం సోమవారం వరక విజయవంతగా ముగిసింది. యాగ బ్రహ్మ కందర్ప వేంకట శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయం లో పంచాహ్నిక దీక్ష చతుర్వేద పారాయణం పరస్పర శ్రీ శత చండీ మహాయాగం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ దైవ సంకల్పంతో కుటుంబ సభ్యుల అనుమతితో రుత్విక్‌ల సహకారంతో ఈ మహా యాగం విజయవంతంగా జరపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆదిత్య అధినేతలు డా నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతులు, విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి శృతి రెడ్డి, దంపతులు, విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి, డా సుగుణ రెడ్డి, దంపతులు, చైతన్య గ్రూప్ ఆఫ్ అధినేత చింతా వెంకటరెడ్డి దంపతులు పాల్గొని పూజా విధులు నిర్వహించారు.

నేత్ర దానం చేయండి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : పోలీసు స్టేషన్, యం. పి.డి.ఓ కార్యాలయం లో నేత్రదానం పోస్టర్ ఆవిష్కరణ చేస్తూ నేత్ర దానం చేయుట వలన కొందరి జీవితాలలో వెలుగులు నింపవచ్చు ని ఎస్ ఐ రమణ అన్నారు. నేత్ర దానం కొరకు పోలీసు శాఖ ముందుకు వచ్చిందని ప్రజలందరూ పాల్గొని 13 వ తేదీ ఆదివారం సొలస దమయంతి కళ్యాణ మండపంలో కార్నియా దానం చేసినట్లు సర్టిఫికెట్ పొందండి అని మానవత అధ్యక్షులు జోడాల కోరారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ కానిస్టేబుల్స్ దాస్,శేఖర్,గణేష్ తాళ్లపూడి యం. పి.పి జొన్నకూటి పోసిరాజు, ప్రక్కిలంక సీనియర్ నాయకులు యాళ్ల బాబూరావు, గూడా విజయరాజు, నాగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

15 నుంచి లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే

విశాలాంధ్ర - భీమవరం : జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం కింద లెప్రసి కేస్ డిటెక్షన్ సర్వే ఈనెల 15 నుండి డిసెంబర్ 05 వ తేదీ వరకు జిల్లాలో ఇంటింటి సర్వే ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వాలంటీర్ల ద్వారా నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయం ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కోఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టరు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం కింద జిల్లాలో ప్రతి ఇంటింటా,ప్రతి పాఠశాలల్లోనూ, అంగన్వాడీల్లోనూ, వసతి గృహాల్లో కూడా సర్వే నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టరు డి. మహేశ్వర రావు , అడిషినల్ డిఎంహెచ్ ఓ బి.భానూ నాయక్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గణపవరం: కిడ్నీ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భీమవరం అశోక్ కిడ్నీ సెంటర్ హాస్పిటల్ డాక్టర్ భూపతిరాజు అశోక్ వర్మ అన్నారు. ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా గణపవరం మండల యూనిట్ ఆధ్వర్యంలో గణపవరం లయన్స్ క్లబ్ భవనంలో మండల పి ఎం పి అధ్యక్షులు మండా సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన మెగా ఉచిత కిడ్నీ మెడికల్ క్యాంపు జరిగింది.ఈ క్యాంపులో సుమారు 125 మంది రోగులకి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సంజయ్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పి ఎం పి జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కే పరమేశ్వర్లు, సిహెచ్ ప్రభాకర్ రావు, కె అప్పారావు, మస్తాన్ వలి, కొండలరావు, వి శివ శ్రీనివాసరావు, పీఎంపీ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాలకొల్లు : సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఉషా లక్ష్మి అన్నారు. సోమవారం పాలకొల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరులందరూ కళ్ళ పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకుని కంటి చూపు నాణ్యతను పరీక్షించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 20 మందికి మందులు, కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భాను సాయి, స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ మంగతాయారు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి వి సుబ్బారావు పాల్గొని రోటరీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మద్దాల రాంప్రసాద్, ఇమ్మిడి రాజేష్, కటారి నాగేంద్ర, దశక శేషగిరి, శ్యాంబాబు,సభ్యులు ప్రభాకర్, భీమన్న, నరేంద్ర ప్రసాద్,శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు. నేత్ర కంటి ఆసుపత్రి టెక్నీషియన్స్ వెంకటేశ్వరరావు, ధనలక్ష్మిలు కంటి పరీక్షలు నిర్వహించారు.

నాణ్యమైన చేపలు అందించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : వినియోగదారులకు నాణ్య మైన చేపలను తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో ఫిష్ మినీ ఫిష్ రిటైల్ అవుట్ లెట్ల ఏర్పా టుకు రాష్ట్ర ప్రభు త్వం శ్రీకారం చుట్టిందని మత్స్య శాఖ సహాయ సంచాలకులు సైదా నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని భీమోలు గ్రామంలో మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర మినీ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లను మరియు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకములను గూర్చి అవగాహన కల్పించారు. ఒక యూనిట్ ఖరీదు 3 లక్ష ల 25 వేలు రూపాయలు అవు తుందన్నారు. ఈయూనిట్ ఏర్పాటు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం బి. సి. లకు 40 శాతం, ఎస్. సి., ఎస్. టి. లకు 60 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత మత్స్యకారులు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతొందన్నారు. లైవ్ చేపలను లబ్దిదారులకు తక్కువ ధరకు ఇవ్వడం జరుగుతుంద న్నారు.లైవ్ చేపలను లబ్దిదా రులకు ఇవ్వడం వల్ల ఆరోగ్యం గా ఉంటారన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కొత్తగా మినీ ఫిష్ రిటైల్ అవుట్ లెట్ల మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల యూనిట్లు తీసుకువచ్చిందన్నారు.

కొసరాజు చిత్రపటం వద్ద మోరంపూడి నివాళి

విశాలాంధ్ర - చాట్రాయి : టీడీపీ కార్యకర్త కీర్తిశేషులు కొసరాజు సత్యనారాయణ చిత్రపటం వద్ద తెలుగు రైతు ఏలూరు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఘన నివాళులు అర్పించారు. చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కొసరాజు సత్యనారాయణ కుటుంబాన్ని మోరంపూడి పరామర్శించారు. కుమారుడు అబ్బుల్ చౌదరిని ఓదార్చి దైర్యంచెప్పారు. పార్టీ అండగా వుంటుందన్నారు. కోటపాడులో రావి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. చనుబండ లో అనుమోలు సత్యనారాయణ భౌతికకాయం వద్ద నివాళిఅర్పించారు. ఈకార్యక్రమంలో మంచిన పూర్ణచంద్రరావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చింతలపూడి శాసనసభ్యులు ఎలిజా అన్నారు. పట్టణంలోని 14వ వార్డు రామచంద్రపురం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని,ప్రజల ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు.ఆ వార్డులో ఉన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,కమీషనర్ పి.భవానీ ప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షులు పి.పి.ఎన్.చంద్రరావు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ వందనపు సాయి బాల పద్మ,14వ వార్డు కౌన్సిలర్ తాతకుంట్ల వెంకట లక్ష్మి,కౌన్సిలర్లు నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గా ప్రసాద్,ఎల్.వి.ఆర్.,చిటికెల అచ్యుత రామయ్య,కో ఆప్షన్ సభ్యుడు వెంపా ఐజాక్,మున్సిపల్, సచివాలయ సిబ్బంది,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవోపేతంగా కార్తీక పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర - వీరవాసరం : కార్తీకమాసం రెండవ సోమవారం, కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని మండలంలోని శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఆలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. వీరవాసరంలోని శ్రీ వీరేశ్వర, విశ్వేశ్వర, సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయం, రాయకుదురు శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి ఆలయంలో వేకువజాము నుంచి ప్రత్యేకపూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. కార్తీక సోమవారం అభిషేకాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పంచామృత అభిషేకాలు, పూజలను నిర్వహించారు.